అందరి నోటా జగన్ మాటే

● ఎమ్మెల్యే డా.పీవీ సిద్ధారెడ్డి



34వ వార్డులో గడప గడపకూ వెళ్తున్న కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి: 'ఇప్పుడు ఎవరి నోట విన్నా జగన్ మాటే వినబడుతోంది. 2024 లోనూ మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా చూడాలని ప్రతి గడపలో ప్రజలు కోరుకుంటున్నారు. ఇటీవల టైమ్స్‌నౌ నవభారత్ నిర్వహించిన సర్వేలో కూడా వైఎస్సార్‌సీపీ ఏపీలో మొత్తం పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటుందని చెప్పింది' అని కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్ధారెడ్డి గుర్తు చేశారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే పట్టణంలోని 34వ వార్డులో పర్యటించారు. గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే అక్కడే మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు ఏనాడూ ప్రజల కోసం పని చేయలేదని, పూర్తిగా ఆయన స్వార్థం కోసం పని చేశారని అన్నారు. తన హెరిటేజ్ పాల డైరీ కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే చిత్తూరు పాల డైరీని మూత వేయించారన్నారు. ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతిగా చిత్తూరు పాలడైరీని మళ్లీ తెరిపించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అమరావతిలో చంద్రబాబు ఉన్న ఇల్లు కూడా అక్రమమని కోర్టు కూడా తేల్చి చెప్పిందని, అయితే ఎల్లో మీడియా ఈ విషయాన్ని తమ పత్రికలు, టీవీల్లో ఎక్కడా ప్రచురించిన, ప్రసారం చేసిన పాపాన పోలేదన్నారు. వైఎస్ జగన్ పేదల పక్షాన ఉంటే, చంద్రబాబు పెత్తందార్ల పక్షాన ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో పేదలు, పెత్తందార్ల మధ్యే పోటీ..అని చెప్పారు. పేదల పక్షాన ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం.. టీడీపీ కనుమరుగు కావడం తథ్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పండ్ల మొక్కలను సద్వినియోగం చేసుకోండి



మొక్కలు తీసుకెళ్తున్న రైతులు

ధర్మవరం రూరల్: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పండ్ల తోటలను సాగు చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారిణి అమరేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామం వద్ద ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలో సబ్సిడీ ధరలతో మొక్కలు అందించడం జరుగుతోందన్నారు. ఒక మొక్కను ప్రస్తుతం చీనీ రూ. 60, మామిడి రూ.45, సీతాఫలం రూ.40. దానిమ్మ రూ. 55 ప్రకారం అందించడం జరుగుతోందన్నారు.

అందుబాటులో ఉండాలి

అమడగూరు: గ్రామ సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ మునెప్ప పేర్కొన్నారు. బుధవారం కసముద్రం గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సచివాలయంలో అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. అటెండెన్స్ యాప్‌ను పరిశీలించి ఉద్యోగుల హాజరుశాతాన్ని గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తప్పనిసరిగా ఫేషియల్ అటెండెన్స్ వినియోగించాలన్నారు. గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.

వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కమిటీ ఎంపికపై హర్షం



గంగాధర్‌రెడ్డి



కార్యదర్శి శివయ్య

ఎన్‌పీకుంట: వైఎస్సార్‌టీఎఫ్ నూతన రాష్ట్ర కమిటీ ఎంపికపై పలువురు మండల వైఎస్సార్ టీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గంగాధర్‌రెడ్డి, శివయ్యల ఎంపికకు సహకరించిన ఎమ్మెల్సీ కల్పలతారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు ఆంజినేయులునాయక్, వెంకటరామిరెడ్డి, మదార్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీతో అవినీతి అంతం

ధర్మవరం అర్బన్: ఆమ్ ఆద్మీ పార్టీతో అవినీతి అంతమవుతుందని శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ కన్వీనర్ కేఎం అసదుల్లా తెలిపారు. పట్టణంలోని శారదానగర్‌లో బుధవారం ఆ పార్టీ నాయకులు పర్యటించారు. ప్రజలకు పార్టీ విధి విధానాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ట్రెజరర్ అల్లాబకాష్ తదితరులున్నారు.

క్లుప్తంగా

నేడు ఎన్‌పీ కుంటలో 'గడప గడపకూ..'

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల ఎంపీపీ ఈటె రాము, ఎంపీడీఓ ఆదినారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్.పీ.కుంట–1 సచివాలయం పరిధిలోని అంబేడ్కర్‌నగర్ కాలనీ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఓడీ చెరువు: మండలంలోని వెంకటాపురంలో ఇటీవల కరెంట్ షాక్‌కు గురై దేరంగుల శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తమ వంతు సాయంగా రూ. 26 వేలు అందజేశారు. మృతుని భార్య అక్కులమ్మ నగదు అందజేశారు. జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్లక్రిష్టారెడ్డి, సచివాలయ కన్వీనర్ ఆనందరెడ్డి, గ్రామ కన్వీనర్ చెన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజిన్‌రెడ్డి, రమణ తదితరులున్నారు.

సత్యసాయి ట్రస్టు ద్వారానే నిధులు విడుదల చేయాలి



నిరసన తెలుపుతున్న సత్యసాయి కార్మికులు

తాడిమర్రి: ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజలకు దాహార్తిని తీర్చడానికి పని చేస్తున్న సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులకు సత్యసాయి ట్రస్టు ద్వారానే నిధులు విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సత్యసాయి ట్రస్టు అందిస్తున్న నిధులను జిల్లా పరిషత్‌కు మళ్లించడాన్ని నిరసిస్తూ బుధవారం కార్మికులు సమ్మెకు దిగారు. స్థానిక మద్దుల చెర్వు సత్యసాయి తాగునీటి సంపువద్ద మహేశ్వర్‌రెడ్డి, నడిపి ఓబిలేసు, పతి, నరసింహారెడ్డి తదితర కార్మికులు ఎర్రజెండాలు పట్టుకుని సమ్మె చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు తాగునీరు సరఫరా చేయమని ప్రకటించారు. కార్యక్రమంలో ప్రసాద్, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో విద్యాభివృద్ధి



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బత్తలపల్లి: దాతల సహకారంతో విద్యాభివృద్ధి సాధ్యమని వెంకటగారిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెంకటగారిపల్లి గ్రామానికి చెందిన హనుమంతు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన మనవళ్లు జవహర్‌నాయుడు, తారకతేజ అదే గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బోయపాటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మాజీ మంత్రి షాకీర్



మంత్రిని కలిసిన మాజీ మంత్రి షాకీర్

కదిరి: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, భూగర్భ గనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బుధవారం తిరుపతిలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్ కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ముస్లిం మైనార్టీలంతా వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని మంత్రి పెద్దిరెడ్డికి మహమ్మద్ షాకీర్ తెలిపారు. షాకీర్‌తో పాటు ఆయన కుమారుడు మహమ్మద్ షకీబ్, న్యాయవాది పఠాన్ జాఫర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

పనితీరు మెరుగుపరుచుకోవాలి



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

ఓడీ చెరువు: అధికారులు పనితీరు మెరుగు పరుచుకోవాలని, ప్రజలకు మేలు జరిగేలా పనులు చేయాలని ప్రజాప్రతినిధులు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఫర్వీన్ బాను అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వాస్పత్రిలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంపై డాక్టర్ భాను ప్రకాష్‌నాయక్‌ను ప్రశ్నించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలు గ్రామాల్లో తీగలు ప్రమాదకర స్థితిలో వేలాడుతున్నాయని సర్పంచు జగన్‌మోహన్ చౌదరి, వెంకటరమణ, తొట్లిరంగారెడ్డి సభ దృష్టికి తెచ్చారు. బాలప్పగారిపల్లిలో 30 ఇళ్లకు కేవలం రెండు చోట్ల మాత్రమే విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, అదనంగా స్తంభాలు ఏర్పాటు చేయాలని అల్లాపల్లి గ్రామ సర్పంచు వెంకటరమణ కోరారు. ఇనగలూరు పొలం సర్వే నం.385–2 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టారని, అర్హులకు అందించాలని పలువురు ప్రజాప్రతినిధులు తహసీల్దార్ రామనాథరెడ్డికి సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దీపికా రెడ్డి, డాక్టర్ ప్రవీణకుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రెడ్డెప్ప, వైస్ ఎంపీపీ మల్లూరి లక్ష్మీదేవి,మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు గోవిందు, జగన్‌మోహన్ చౌదరి, బాబాఫకృద్దీన్, రామచంద్రారెడ్డి, తొట్లిరంగారెడ్డి, శ్రావణి, శివశంకర్‌రెడ్డి, వెంకటరమణమ్మ, రేణుకాబాయి,షాజియా, అబీదాబీ, ఎంపీటీసీలు రమణ, ప్రకాష్‌నాయుడు, గంగులమ్మ, రజిత, రమణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ప్రజలతో సంక్షేమ పథకాల గురించి ఆరా తీస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంకేపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్న వేణుగోపాల్, నాయకులు కిరణ్‌మోహన్‌రెడ్డి, పెద్ద నారాయణ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన బత్తల



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో మాట్లాడుతున్న బత్తల వెంకటరమణ, హరిప్రసాద్

కదిరి అర్బన్: దేశరాజధాని ఢిల్లీలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ,రాష్ట్ర అధ్యక్షులు మారేష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా. బత్తల హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. అందరిని కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్య, పలువురు పాల్గొన్నారు.

ఎంఈఓలకు ఘన సన్మానం



నూతన ఎంఈఓలను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ధర్మవరం అర్బన్: ధర్మవరం నూతన ఎంఈఓలకు యూటీఎఫ్ నాయకులు ఘన సన్మానం చేశారు. స్థానిక ఎమ్మార్సీలో బుధవారం నూతన ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్‌నాయక్‌లను యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, యూటీఎఫ్ నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంఈఓలు కృషి చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి కోరారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనకు యూటీఎఫ్ పోరాడుతోందన్నారు. సామాజిక స్పృహతో కొనసాగుతూ ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద యూనియన్‌గా ఉందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, అంజనేయులు, లక్ష్మయ్య, రాంప్రసాద్, రామంజినేయులు, విజయభాస్కర్, సాయిగణేష్, జనార్ధన్, ఓబిరెడ్డి, లక్ష్మీనారాయణ, సాకే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ బంద్ విజయవంతం



స్టేషన్‌లో ఉన్న ఏబీవీపీ నాయకులు

ధర్మవరం అర్బన్: ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ విజయవంతమైందని నాయకులు తెలిపారు. ఏబీవీపీ నాయకులు జయసింహ, శ్రీనివాసులు, హర్ష, హేమంత్, మనోజ్, సందీప్‌లు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయించారు. కొత్తపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్దకు వెళ్లి బంద్ చేయాలని నిరసన చేస్తున్న ఏబీవీపీ నాయకులను టూటౌన్ సీఐ రాజా అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం మధ్యాహ్నం సొంత పూచీకత్తుపై వదిలేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

నగదు రికవరీకి ఆదేశం



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

చెన్నేకొత్తపల్లి: మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి రూ.86,809 రికవరీకి ఆదేశించినట్లు ఎస్‌ఆర్‌పీ నాగర్జున తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాయలంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 15 పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల వివరాలను సీఆర్‌పీలు చదివి వివరించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ రామాంజినేయులు మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో 937 పనులకు గాను రూ.12 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి పలువురు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ



విద్యాసామగ్రితో విద్యార్థులు, దాతలు

పుట్టపర్తి అర్బన్: వారంతా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా బెంగళూరులో స్థిరపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులంటే ప్రేమతో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర విద్యా సామగ్రిని అందజేశారు. దాతృత్వం చాటుకున్నారు. బెంగళూరుకు చెందిన వెంకట్ బృందం పుట్టపర్తి మండల పెడపల్లి, సుబ్బరాయనిపల్లి, గంగిరెడ్డిపల్లి తదితర పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రిని బుధవారం వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భగవంతప్ప, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రామ రాజ్యం తలపిస్తున్న జగన్ పాలన





ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న, డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, పుట్టపర్తిలో ధ్రువపత్రాలు అందిస్తున్న దృశ్యం

● డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన రామ రాజ్యాన్ని తలపిస్తోందని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పిన్నదరి గ్రామంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ అధ్యక్షతన బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న సర్వ జనులకు సంక్షేమ పథకాలు అందిస్తూ సుభిక్షమైన పాలన సాగిస్తున్నారన్నారు. అనంతరం పలువురికి కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఈఓపీఆర్డీ కామాక్షి, ఏపీఓ సంజీవరెడ్డి, పీఆర్ ఇంజినీర్ రవికుమార్, ఏఈ రమాదేవి, ఏపీఓ సాంబశివుడు, సర్పంచ్ సదానంద, ఎంపీటీసీ చంద్రబాబు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు పార్శ్ల విజయభాస్కర్‌రెడ్డి, అశ్వర్థ, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, మహేష్, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, విశ్వనాథ్, ప్రభాకర్‌రెడ్డి, డీలర్ రామిరెడ్డి, వన్నూర్ రెడ్డి, సర్పంచ్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా 11 రకాల సేవలు

ధర్మవరం రూరల్: జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు రేగాటిపల్లి సర్పంచ్ సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రేగాటిపల్లిలో సర్పంచ్ అధ్యక్షతన జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి చాంద్‌బాషా, ఈఓఆర్‌డీ మమతాదేవి, ఎంపీటీసీ రవీంద్రారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఉచితంగా అందించే 11 రకాల సర్వీసుల గురించి వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సువర్ణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..

నల్లచెరువు: మండల పరిధిలోని తలమర్లవాండ్ల పల్లి సచివాలయంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్, ఎఫ్‌ఓఏలు శివాజి, బావాజాన్, షాజహాన్ ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి గ్రామంలో జగనన్న సురక్ష సర్వే మొదలవుతుందన్నారు. వలంటీర్లు, గృహసారథులు ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, నాయకులు చిన్నపల్లిహరి మంజునాథ, శంకర్ నాయుడు, అమర్‌నాథ్‌రెడ్డి, వార్డు మెంబర్ నాగరాజు, హరినాథ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు గ్రామాల్లోనే చెక్

బత్తలపల్లి: 'జగనన్న సురక్ష'తో ప్రజా సమస్యలకు గ్రామాల్లోనే చెక్ పడుతోందని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బత్తలపల్లి–2 సచివాలయంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్‌ఓ వంశీకృష్ణారెడ్డి, డీపీఓ విజయకుమార్‌రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సౌజన్యకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాల జారీలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 1,297 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, సచివాలయ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ఉప సర్పంచు కోటి గోపీనాథ్, కార్యదర్శులు ఈశ్వరయ్య, అశోక్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక

తలుపుల: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక అని ఎంపీపీ రఫినాయక్ అన్నారు. స్థానిక సచివాలయం–3 లో బుధవారం ఎంపీడీఓ కిరణ్‌మోహన్ రావు, తహసీల్దార్ శ్రీదర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్టిఫికెట్లను లబ్ధిదారులకు ఎంపీపీ, అధికారులు అందజేశారు. కార్యక్రమంలో సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు, మాజీ సర్పంచ్ పయాజ్ అహమ్మద్, మండల జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, ఏఓ మాధవరెడ్డి, ఈఓపీఆర్డీ శకుంతల, మౌలా, వలి, పణిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



కదిరి మండలం యర్రదొడ్డి పంచాయతీలో..

యర్రదొడ్డి గ్రామ సచివాలయంలో..

కదిరి అర్బన్: మండలపరిధిలోని యర్రదొడ్డి గ్రామ సచివాలయంలో బుధవారం ఎంపీడీఓ అంజనప్ప ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో కార్యక్రమం తీసుకువచ్చారని పేర్కొన్నారు. వివిధ రకాల 371 ధృవపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నటరాజ్, గ్రామ సర్పంచ్ తోట లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి శారద తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ధి

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం పరిధిలోని గూనిపల్లి సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● మున్సిపాలిటీ పరిధిలో కర్నాటకనాగేపల్లి, జెండా వేపమాను సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ సూర్యాగౌడ్, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మెప్మా అధ్యక్షురాలు సాయిలీల, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పుల్లయ్య



పుల్లయ్య

తనకల్లు: వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాలవారిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు టీ. పుల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ టీఎఫ్ మండల అధ్యక్షురాలు నాగవేణి, నాయకులు సిద్దారెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పుల్లయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పరిహారం రూ. 10 వేలు ఇవ్వాలి

తలుపుల: సాగు చేసిన ప్రతి రైతుకూ రూ. 10 వేల చొప్పున సాయం అందజేయాలంటూ సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ముందు నిరసన తెలిపారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఎకరాకు రూ. పది వేలు అందించాలన్నారు. సీపీఐ ఈశ్వరయ్య, రైతు సంఘం నాయకులు ముత్యాలప్ప, ఎద్దుల రాముడు పాల్గొన్నారు.